
రడ్ యార్డ్ కిప్లింగ్ యిచ్చిన సమస్యకు కథ

# ఆహూ-తక్క

కొవ్వలి నాగేశ్వరి

"సదానందం! సదానందం!" ఫోనందుకున్న సదానందం ఉలిక్కిపడి చుట్టూ చూశాడు. భార్య చుట్టుపక్కల లేనట్లు నిర్ధారించుకుని:

"హలో సార్! ఏంటి సార్! నిజంగానాసార్! నాకేం తెలియదు సార్! ఏడుపుగొట్టు వెధవలు సార్! మీకు నేను సపోర్టిస్తున్నానని కుళ్లు సార్..."



ఇలా సార్ల ప్రహసనం సాగిన తర్వాత నీరజను వెతికాడు.

స్టోరు రూంలో దీక్షగా బట్టలు కుదుతోంది. ఇది లెక్చరరు హోదా ఇంత పిసరుకూడా మాట లేదు!

"నీరూ!"

వంపుల దగ్గర బట్టని అతి జాగ్రత్తగా తిప్పుతున్న నీరజ తలెత్తింది. ఏమిటన్నట్లు ప్రశ్నార్థకంగా చూసింది.

"ఎవరివని తలకెత్తుకున్నావు? చదివావు, ఎందుకు? ఉద్యోగం చేస్తున్నావు ఎందుకు? నీవి నువ్వు కుట్టుకో లేవుగానీ, ఇంకా ఎవరివో..."

గభాల్న లేచింది.

"ఆ! మర్చిపోయాను. మీకిష్టమని బాసుంది చేశాను. రండి. ఫ్రిజ్‌లో పెట్టాను" మిషన్ దగ్గర్నుంచి లేచి సదానందం చెయ్యిపట్టుకుని డైనింగు టేబిల్ వద్దకు నడిచింది.

"ఏమండీ!" గోముగా పిలిచింది నీరజ.

"ఏం?" దర్జాగా పలికాడు.

"ఫోను అనవసరంగా పెట్టించారండీ! నేను ఎంత కరక్టుగా వుందామన్నా ఎవరో వచ్చి చేసుకుపోతున్నారు. ప్రతీవారి దగ్గర డబ్బులు వసూలుచేద్దామంటే-ఇద్దరు సంపాదిస్తున్నారు, వట్టి డబ్బు మనుషులంటారండీ!"

"నీకు చేతకాదు, ఎదుటివారు చెప్తే వినవుకద!"

మాట్లాడలేదు. కొద్దిగా కసుర్చుకున్నాడుసదానందం.

"మావారు ఫోను ముట్టుకోవద్దన్నారని చెప్పు."

"మీలా నాకు తెలివిలేదండీ! ఏం చెయ్యమంటారు."

సదానందం షర్టుగుండీలు సవరిస్తూ వక్కపొడి అందించింది.

ఇంతలో మళ్లీ ఫోను ట్రింగు, ట్రింగుమని చప్పుడు చేసింది.

ఇద్దరూ ఏకకాలంలో ఫోనువద్దకు వెళ్లారు.

"హలో!" సదానందమే తీసుకున్నాడు. అవతలి మనిషి ఏం చెప్తున్నాడో "ఆ!" "ఊ"లే వినిపించాయి. ముఖకవళికలు ఇబ్బందిగా కదలడం చూసి బైటికెళ్లింది నీరజ.

రాత్రి పడుకోబోతూ—

"నీరూ! మీ ప్రిన్సిపాల్! నీ కో-లెక్చరర్లు ఏమైనా చికాకొస్తే ఏం చేస్తారు" సౌమ్యంగా పలుకుతున్న భర్తని చూసి అయోమయంగా ముఖంపెట్టి,

"నాకంత తెలివెక్కడిదండీ! అందరూ అంటారు.... ... 'మీలాంట్టి పిచ్చివారు, మీవారు కనుక మీతో కాపురం చేస్తున్నారు ' అంటారండీ! నిద్రొస్తోందండీ...."

కళ్లు మూసుకుని నిద్ర నటించింది.

"నీరూ!" గోముగా పిలిచాడు సదానందం.

"ఏమండీ!" మత్తుగా నిద్రలోంచి బలవంతంగా లేచినంత ఇబ్బందిగా అంది.

"మరి... మా ఆఫీసరు... చిక్కుల్లో... నేను..." నీళ్ళు నములుతున్న భర్తను చూసి లేచి కూర్చుని అతని తలను ఒళ్లోకి లాక్కుంది.

"మీరు... మీరు... ఏమైందండీ?" ఆందోళనగా అంది.

"నేను... సపోర్టు చేశాను... అందరూ నన్ను కాకేశ్వరరావనీ, చెంచాగాడనీ, ఏవేవో అంటున్నారు నీరూ!"

నీరజ ఒళ్లో గారాలుపోయాడు.

"పోన్లెండి ఏ పదిమందిమి వున్నాం. ఉన్నది ఇద్దరు పిల్లలు. ఇద్దరం సంపాదిస్తున్నాం."

కొంచెంసేపు ఆమె లాలించింది. అతడు కరిగాడు. ఆమె పైటందుకొని.

"ఇది కొత్తచీరా నీరూ!" అడిగాడు.

అప్పుడు గుర్తొచ్చింది. అది తన స్టూడెంటు కొన్న చీర. పెళ్ళికి వెళ్తే ఇచ్చింది. సదానందంవైపు చూసింది. ఎంతగా లాలించినా ముఖంలో దిగులు కళ్లక్రింద చోటు చేసుకుంది. 'ప్చ్! ఈ మనిషి నామాట వినడం కలలో మాట!' అనుకుంది. ఆఫీసరు చేసిన తప్పులు తెలుసీమనిషికి. తమ సంసారంలో ఏ లోటూ లేదు. ఇంట్లో ఏ చికాకొచ్చినా తట్టుకోలేడని అతని వరకూ పోనీయదు. అందుకే లేనిపోనివి చుట్టుకుంటాడు. తన తప్పులు చెప్పకుండా వుండలేదు. అమాయకత్వంలోంచి వచ్చిన ఈ తెలివితక్కువతనానికి ఏడవాలో, నవ్వాలో తెలియదు. ఒకటి-మూర్ఖత్వం కంటె తెలివితక్కువతనం నయం. చెప్పేదు మాటలు కొందరికి మిఠాయంత తియ్యనివి. ఉత్తప్పుడు పట్టించుకోదు.

తను చిక్కుల్లో ఇరుక్కున్నప్పుడు అతడికి తెలివి వస్తుంది.... అదేంటంటే... భార్యెందుకు ఇరుక్కోలేదని..! ఇంక శల్యపరీక్ష... అప్పుడు తనేం చేసినా ఇత

## రడ్‌యార్డ్ కిప్లింగ్. వ్యాఖ్యపై వచ్చిన కథలు

శ్రీ బీయార్ —చిదంబర రహస్యం

శ్రీ ఆర్.వి.రమణప్రసాద్–'వల'

శ్రీ విరించి – 'అకారణం'

శ్రీమతి ఎం.విద్యుల్లత –'ఓహ్హో! నా పెళ్ళామా'

శ్రీమతి భాగవతుల లలిత శర్మ –'(అ) సావేరి'

శ్రీ వెల్చేరు చంద్ర శేఖర్ –'క్లైవర్ గర్ల్'

శ్రీమతి కొవ్వలి నాగేశ్వరి –'ఆకూ-వక్క'

శ్రీమతి నెల్లూరి పార్వతీదేవి – 'ఇల్లుపట్టిన శని'

శ్రీ ఎస్. జగన్ మాధవరావు – 'తెలివైన అర్ధాంగి'

ఈ మొత్తం తొమ్మిది కథలలో ఏది ఉత్తమమైనది నిర్ణయించే బాధ్యత పాఠకులదే. ఈ కథలను 17-1-86 సంచిక నుంచి ప్రచురిస్తున్నాము.

పాఠకులు కూపన్‌లో నాకు నచ్చిన కథ 'పేరును వ్రాసి పంపితే ఎక్కువ ఓట్లు వచ్చిన రెండు కథలకు 'కవిసమ్రాట్' విశ్వనాథ సత్యనారాయణ గారి రచనలు ఇప్పటి వరకూ లభ్యమైనవి చెరి ఒక సెట్ బహూకరిస్తాము. పాఠకులు 9 కథలను వరుసగా చదవాలి. 9 వ కథ ప్రకటించిన వారం రోజుల వరకు పాఠకులు తమ ఓట్లను పోస్ట్ కార్డుల ద్వారా కూడా తెలియపరచ వచ్చును.

—ఎడిటర్

### నాకు నచ్చిన కథ కూపన్

కథ పేరు ------------------------------

పంపిన వారి పేరు ------------------------

చిరునామా ----------------------------

------------------------------------

(సంతకం)

పూజ్యభావంతో ఇచ్చిన స్టూడెంట్ కళ్ళముందు మెదిలింది. చెయ్యని తప్పుకు ఆ పిల్లనెందుకు తమ మధ్య ఇరికించడం!

"మరే! మన పెళ్ళిరోజుకు కొనుక్కున్నానండీ. ఈ రోజు ఎందుకో కట్టుకోవాలన్పించింది."

"ఏమైనా నీకు తొందరెక్కువ వీరూ!" సరసంగా అన్నాడు.

"మరే! మీలాంటి భర్తుంటే భార్యకు ప్రతీ రోజూ పెళ్ళిరోజే. అందుకే ఈ రోజే కట్టుకున్నా. వుండండి తమలపాకుల్వలేదు మీకు." మంచం పైనుండి దిగింది.

ఆకులు తీస్తూ అనుకుంది–వివేకవంతులు చిక్కుల్లో ఇరుక్కోలేరు. వారి వివేకం చిక్కులు ఎదురయేముందే వెన్నుతడుతుంది. ఏది ఏమైనా మగాడికి ఉద్యోగం ప్రధాన అలంకారం. అదొక్కటే అతడికి కొండంత అండ. అది మూసే వన్నిచ్చారు. మీ తెలివితక్కువతనం పెళ్ళిరోజే తెలిసింది. అందుకే ఏరోజుకారోజే కొత్తగా చూడాలి మిమ్మల్ని, ఇలా తమలపాకులు ఇవ్వాలంటే. తప్పదు. ఆకూ, వక్కా విడివిడిగా వేటికవి సారహీనం. కలిస్తేనే రాగరంజితమైన పెదవులకు కమ్మని తాంబూలం. ●

గాడికి తప్పే... ఇందాక తనీరాత్రికి వేసుకున్న జాకెట్టు

జారినా తనమీద తనకే తిప్పికొడతాడు. ఏ పదిమంది